# చదివేది కేజీలు....
# మోసేది క్వింటాళ్లు!

డా॥ ఆర్.బి. అంకం

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | తల్లిదండ్రులు పోరాడాల్సింది ఫీజులు తగ్గించమని కాదు | 11 |
| 2. | పిల్లలు బాగా చదవాలంటే గట్టిగా కొట్టాల్సిందేనా? | 14 |
| 3. | పిల్లల కలల లోకాన్ని కూలుస్తున్న దుర్మార్గం | 18 |
| 4. | చదివేది కేజీలు... మోసేది క్వింటాళ్లు | 22 |
| 5. | అక్షరాభ్యాసమా.. విద్యాభ్యాసమా? | 25 |
| 6. | పట్టా చదువులకు చెల్లు చీటీ | 28 |
| 7. | పిల్లల పరీక్షలకు తల్లిదండ్రులే సమాధానాలు | 31 |
| 8. | వృత్తే విద్యగా ఉండాలి కానీ.. | 34 |
| 9. | పరీక్ష వాళ్లకు పెన్నుతో పెట్టిన విద్య | 38 |
| 10. | జీన్స్, టీ షర్ట్.. ఓ బిగించిన పిడికిలి! | 42 |
| 11. | విషమంగా మారిన "నిమిషం" | 46 |
| 12. | "పాఠం" పాటలా సాగాలి | 50 |
| 13. | మిస్టర్ "పర్‌ఫెక్ట్" లు కావలెను | 53 |
| 14. | పే'రెంట్స్' పై కేసులు పెట్టాలి! | 56 |
| 15. | నకిలీ విద్యాసంస్థలంటే అర్థమేంటి అధ్యక్షా? | 59 |
| 16. | విద్యార్థి 'క్షేమం' పట్టని సంక్షేమం | 62 |
| 17. | వాళ్లిద్దరి బంధాన్నీ విడదీయడం సాధ్యం కాదు! | 66 |

18. 'మాస్' తో పెట్టుకుంటే 'స్లిప్' అడిపోద్ది! 69

19. ఇలాగైతే బీకాంలో 'ఫిజిక్స్' చదవాల్సిందే! 72

20. 'ఆట' విడుపులో ఆటవికం 75

21. పేదవాడు వైద్యవిద్యను చదవొద్దా? 78

22. ఇవి స్కూళ్లా.. సూపర్ మార్కెట్లా? 81

23. ఎల్‌కేజీ అడ్మిషన్‌కు ఇక్కడ 'స్పెషల్ కోచింగ్' ఇవ్వబడును 84

24. గూగుల్ శోధనకూ అందని 'పరిశోధన' 87

25. ఇవి పరీక్షా కేంద్రాలా… సెంట్రల్ జైళ్లా? 91

26. దయ్యాల కొంపలో భూతాల 'గీతం' 94

27. కాలేజీ ఫ్రెషర్స్ గుర్తుంచుకోవాల్సిన 5 ముఖ్యమైన విషయాలు 97

28. విదేశాల్లో చదవాలనుకుంటే ముందు ఈ 'స్టోరీ' తప్పక చదవండి!! 100

29. చదివింది గుర్తుండిపోవాలంటే ఈ '5 టెక్నిక్స్' నేర్చుకోవాల్సిందే 104

30. మంచి కాలేజీని ఎంచుకునే 'మూలసూత్రాలు' ఇవే 108

31. డా.పెళ్లికొడుకులు ఇక ఉండరు 113

32. మంచి ట్యూషన్ సెంటర్‌ను ఎంచుకునే 6 సూపర్ టిప్స్ 116

33. నీట్ ర్యాంక్ వచ్చిందా? ఎంబీబీఎస్ సీటు సాధించేందుకు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే 120

34. ఈ 6 టిప్స్ తో కొత్త విద్యాసంవత్సరాన్ని ఘనంగా స్టార్ట్ చేయండి 125

35. ఎడ్యుకేషన్ లోన్ కావాలంటే మీకు తెలియాల్సిన 4 ముఖ్యవిషయాలు 129

36. ఈ అస్పష్టతను దాటి ఎంబీబీఎస్ సీటును సాధించుకోవాలంటే? 133

37. ఈ 4 జాగ్రత్తలూ తీసుకుంటే మీ 'హాస్టల్ లైఫ్' బ్యూటిఫుల్‌గా ఉంటుంది 136

38. చదువుపై ఏకాగ్రత కుదరాలి అంటే ఈ '5 పనులు' చేయండి చాలు 140

39. ఒకటే దేశం.. ఒకటే సిలబస్.. సౌండ్ బాగుంది కానీ.. 144

| | | |
|---|---|---|
| 40. | సీబీఎస్ఈ.. స్టేట్..ఏ సిలబస్ మంచిది? | 147 |
| 41. | మంచి యూనివర్సిటీని ఎలా ఎంచుకోవాలో మీకు తెలుసా? | 151 |
| 42. | ఈ 5 పద్ధతుల్లో చదివితే పరీక్షల్లో మీరే నంబర్ వన్ | 154 |
| 43. | విద్యార్థులు 2.0 లుగా మారకూడదంటే టీచర్స్ ఏం చేయాలి? | 157 |
| 44. | స్కూళ్లలో పిల్లల్ని హింసిస్తే ఏం చేయాలి? చట్టం ఏం చెపుతోంది? | 161 |
| 45. | పిల్లల ప్రాణాలు తీస్తున్న ఈ 'వికృతపు' పోటీ అవసరమా? | 164 |
| 46. | ప్రతీ విద్యార్థి ఈ 4 జాగ్రత్తలూ తప్పకుండా తీసుకోవాల్సిందే! | 168 |
| 47. | 'స్టూడెంట్ నంబర్ వన్' కావాలంటే మీకు ఈ లక్షణాలు ఉండాలి | 171 |

# తల్లిదండ్రులు పోరాడాల్సింది ఫీజులు తగ్గించమని కాదు

## తమ నిజమైన బాధ్యతల నుంచి దూరంగా పారిపోతున్న పేరెంట్స్

ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక్కటే చర్చ. స్కూళ్లలో ఫీజులను యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా పెంచుకుంటూ పోతున్నాయన్నదే ఆ చర్చ. ఫీజులను భారీగా పెంచుతూ తమను దోచుకుంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయన్నది వారి ప్రధాన ఆరోపణ. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ఫీజుల పంచాయితీ మరి కాస్త ఎక్కువగానే ఉంది. విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే చర్చనీయాంశంగా మారే ఈ విషయం చాలా రోజుల నుంచి హాట్ టాపిక్ గానే ఉంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక జీవో తెస్తామని ప్రకటించడంతో, ఈ విషయం మరోసారి వార్తల్లోకెక్కింది. అయితే ఈ విషయంలో విభిన్నకోణాలు దాగున్నాయని విద్యావేత్తలు చెపుతున్నారు. ఫీజులు అదుపు లేకుండా పెంచడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే, తాము న్యాయంగానే వాటిని వసూలు చేస్తున్నామని ఆయా స్కూళ్ల యాజమాన్యాలు చెపుతున్నాయి.

వీరిద్దరి పరస్పరవాదాలు కాస్త పక్కన పెడితే ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రుల తప్పు కూడా ఉందని విద్యావేత్తలు అంటున్నారు. స్కూల్ చరిత్ర గురించి కానీ, అందులో బోధించే విషయాలపై కానీ సరైన అవగాహన తెచ్చుకోకుండా పేరెంట్స్ గుడ్డిగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని విశ్లేషిస్తున్నారు. ఎక్కువ ఫీజు చెల్లిస్తున్నాం కదా మా పిల్లాడికి నాణ్యమైన విద్య దొరికిపోతుంది అనుకునే కొందరు పేరెంట్స్ వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని విద్యావేత్తలు చెపుతున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు సరైన అవగాహన తెచ్చుకోకుంటే, ఎంత భారీ ఫీజులు

కట్టినా వారి పిల్లలకు సరైన విద్యను అందించలేరని గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. ఫీజుల విషయం కాస్త పక్కన పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులు కొన్ని విషయాల్లో కనీసపు అవగాహనను తెచ్చుకొని, మరింత బాధ్యతగా వ్యవహరించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

**తల్లిదండ్రులు పోరాటం చేయాల్సింది వీటి కోసం**

- ★ మీ పిల్లలు చదువుతున్న స్కూల్ చరిత్రను క్షుణ్ణంగా తెలుసుకోండి. ఆ స్కూల్ యాజమాని వ్యక్తిత్వాన్ని, నైతికతను అంచనా వేయండి. సరైన నైతిక విలువలు లేని వ్యక్తులు స్కూళ్లను నడిపితే వాళ్లకు ఇది కూడా ఒక వ్యాపారంగానే కనిపిస్తుంది. సమాజం పట్ల, విద్యార్థుల పట్ల ప్రేమ, బాధ్యత ఉన్నవారి ఆధ్వర్యంలో నడిచే స్కూళ్లనే ఎంచుకోండి.
- ★ పిల్లలకు పాఠాలు బోధించే టీచర్ల అర్హతలను తెలుసుకోండి. స్కూల్ యాజమాన్యాన్ని టీచర్ల అర్హతలను చూపించమని అడగండి. సరైన అర్హతలు లేనివాళ్లే అధికంగా ఉన్నారు. అలాంటి వ్యక్తుల చేతుల్లో మీ పిల్లలను పెట్టకండి. టీచర్ల క్యారెక్టర్ కూడా ముఖ్యమేనని గుర్తించండి.
- ★ స్కూల్ యాజమాన్యం తరచుగా టీచర్లను మారుస్తుంటే.. ఎందుకు ఇలా జరుగుతోంది అని ప్రశ్నించండి. టీచర్లకు ఎంత జీతాలు ఇస్తున్నారని అడగండి. ఎక్కువ మొత్తంలో ఫీజులు తీసుకున్నప్పుడు అన్ని అర్హతలూ ఉన్న నాణ్యమైన టీచర్లను నియమించమని యాజమాన్యాన్ని నిలదీయండి.
- ★ మీ స్కూల్‌కు ఆట స్థలం ఉందా? అని ప్రశ్నించండి. పిల్లలకు శారీరక వికాసానికి ఏమి చేస్తున్నారో అడగండి. తగినంత ఆట స్థలం లేకుండా ప్రమాదకరమైన బవంతుల్లో నడుపుతున్న స్కూళ్లలో మీ పిల్లలను జాయిన్ చేయకండి.
- ★ టీచర్ సమయానికి వస్తున్నారా? క్లాస్ ఎలా చెప్తున్నారన్న విషయంపై దృష్టి పెట్టండి.
- ★ మీ పిల్లలు చదివే స్కూల్‌లో లైబ్రరీ ఉందా? అని అడగండి. ఉంటే ఏయే పుస్తకాలు ఉన్నాయో పరిశీలించండి. కనీసం డిజిటల్ లైబ్రరీ అయినా